# కుంచెల నృత్యం

ఆకాశంలో ఉరుము ఉరుముతుంది, మెరుపు మెరుస్తుంది, నెమలి నృత్యంచేస్తుంది. దానికి అనుగుణంగా జానపదులు ఉరుం వాద్యం తయారుచేసుకొని, నెమలి ఈకలతో కుంచలు తయారుచేసి నృత్యం ప్రదర్శిస్తారు. ఈ నృత్యంపేరే కుంచల నృత్యం. తొలి ఏకాదశి పండుగరోజున తప్పనిసరిగా వర్షంరావడం కోసం ఈ నృత్యం చేస్తారు.

అనంతపురం జిల్లా ప్రత్యేక జానపద చర్మవాద్యం ఉరుము. ఉరుములను వాయించేవాళ్లని ఉరుములోళ్లు అంటారు. వారు మాలకులంలో ఒక తెగవారు. వారు ఎంతో నియమనిష్టలు పాటిస్తారు. చెప్పలువేసుకోరు, మాంసం, మద్యం ముట్టరు. ఇంకా ఎన్నో నియమాలుపాటిస్తారు. అందువలన వారిని ప్రత్యేకంగా అందరూ గౌరవిస్తారు. వారు ఉరుములు వాయిస్తుండగా కుంచెల నృత్యం చేస్తారు.

ఈ నృత్యం అనంతపురం జిల్లాలో ప్రచారంలో ఉంది.